

మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

## మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

కొడకండ్ల, ఏప్రిల్ 22 : మండలంలోని గిర్నితండాకు చెందిన మాజీ సర్పంచ్ ధరావత్ రాజ్‌కుమార్‌నాయక్ తాత భూక్యా సక్రు(86) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంగళవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రంగాపురంలో వల్లపు వెంకన్న ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని ఎర్రబెల్లి పరామర్శించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందే రామోజీ, మాజీ జీసీసీ చైర్మన్ గాంధీనాయక్, మార్కెట్ మాజీ చైర్మన్ పేరం రాము, నాయకులు దీకొండ వెంకటేశ్వర్, చెంచు రాజిరెడ్డి, దేశగాని సతీష్, భూక్య మంగ్యా, వెంకన్న నాయక్, రణధీర్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి

పాలకుర్తి, ఏప్రిల్ 22: విద్యార్థులు మార్కుల కోసం కాకుండా విజ్ఞానం కోసం చదవాలని డీఆర్‌డీవో మండల ప్రత్యేకాధికారి ఎన్ వసంత, ఎంఈఐ గంట రవీందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలతోపాటు దర్దేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకుని ప్రణాళిక బద్ధంగా చదవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆవుల రాములు, ఎంఈవో నర్సయ్య, ఉపాధ్యాయులు దేవగిరి సూర్యప్రకాశ్, వెంకట్రామనర్సయ్య, ఇమ్మడి ఆశోక్, రమేశ్, నర్సింహమూర్తి, బలరాం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ శివరాజ్‌యాదవ్

## అభివృద్ధి పనులకు మార్కెట్ పాలకవర్గం ఆమోదం

జనగామ, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ) : జనగామ వ్యవసాయ మార్కెట్ పరిధిలో ప్రతిపాదించిన వివిధ అభివృద్ధి పనులకు పాలకవర్గం ఆమోదం తెలిపింది. మంగళవారం మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన పాలకవర్గ సమావేశంలో జనగామ మార్కెట్ యార్డులో డ్రైనేజీ, నూతన కవర్ షెడ్ నిర్మాణం సహా రఘునాథపల్లి మండలంలోని సివిల్ సప్లై గోదాంకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు, లింగాలఘనపురం మండలంలోని సబ్‌యార్డులో డ్రైనేజ్, సీసీ ప్లాట్‌ఫారం నిర్మాణం చేయాలని తీర్మానించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి, డీఎంవో నరేందర్, మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివ), డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, ఎండీ బాష్మియా, బానోత్ బన్సీ నాయక్, తోటకూరి రమేశ్ యాదవ్, బొట్ల నర్సింగరావు, నీల మోహన్, బుర్రెడ్డి శ్రీలతరెడ్డి, నాగబండి రవీందర్, బండ కుమార్, వనపర్తి శ్రీనివాస్, శీలం కొండల్‌రెడ్డి, సూపర్‌వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నర్మెటలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా

## భూభారతి చట్టంతో రైతులకు మేలు : కలెక్టర్

నర్మెట/తరిగొప్పుల, ఏప్రిల్ 22 : భూభారతి చట్టంతో భూవివాదాలు పరిష్కారమవుతాయని, రికార్డుల్లో తప్పుల సవరణకు సంవత్సరలోపు దరఖాస్తులు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా తెలిపారు. భూ భారతి చట్టంపై నర్మెట, తరిగొప్పుల మండల కేంద్రాల్లో మంగళవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. రైతులకు కేఎస్‌ఆర్ గార్డెన్‌లో అవగాహన సమావేశం కల్పించారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంపై రైతులకు సమగ్రంగా వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టంలో నాలుగు సెక్షన్లు కీలమన్నారు. జిల్లాలో ఏదైనా మండలాన్ని పైలట్‌గా తీసుకుంటామన్నారు. ఇందుకు గ్రామాల వారీగా అధికారులను నియమించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, ఆర్‌డీవో గోపీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఏవో మనోరత్ విక్రమ్‌రావు, తహసీల్దార్ కేవీ రామానుజాచారి, ఎంపీడీవో అరవింద్ చౌదరి పాల్గొన్నారు.

**సర్వే చేయని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు**

తరిగొప్పుల మండలం భోజ్యాతండా గ్రామ పంచాయితీ పరిధిలోని రూప్లతండాకు చెందిన భుక్యా అమోస్ మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షాలకు పంట నష్టం జరిగినా అధికారులు సర్వే చేయలేదని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ పాషా దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ వెంటనే ఏఈవో ప్రవళికని పిలిచి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, ఎస్సై శ్రీదేవి, ఎంపీవో మాలతి, ఆర్ఐ రవీందర్, ఏవో మనోహిత్ విక్రమరావు పాల్గొన్నారు.

## దాడి చేసిన నలుగురి అరెస్టు

బచ్చన్నపేట, ఏప్రిల్ 22 : మూడు రోజుల క్రితం బచ్చన్నపేట బస్టాండ్‌లో ఆర్టీసీ సిబ్బందిపై దాడి చేసిన నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై హమీద్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పండ్ల బాలకృష్ణ, గొల్లూరి ప్రదీప్, కర్రె మహేశ్, సందుపట్ల మల్లేశ్ ఆర్టీసీ సిబ్బందిపై దాడి చేసిన ఘటనలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై వెల్లడించారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

I, GATTU VENKATESHWARLU, S/o Gattu Nambaiah, R/o H.No. 3-124/1, Panagatla, Kamalapur Mdl, Hanamkonda Dist., T.G, India. I Have changed my Name From GATTU VENKATESWARLU to GATTU VENKATESHWARLU, S/o Gattu Nambaiah for all purposes.

**PLOT FOR SALE**

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.

NT-329891

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777135 MULUGU
9182777135 MAHABUBABAD
9182777557 JANGAON
9182777565


# రజతోత్సవ సభకు వేలాదిగా తరలిరావాలి

- పల్లెలు, పట్టణాల నుంచి ప్రజలను సమీకరించాలి
- బీఆర్ఎస్ సన్నాహక సమావేశాల్లో నాయకులు

జనగామ, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ) : ఈనెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి వద్ద నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జిల్లాలోని ముస్లిం, మైనార్టీలు, అన్నివర్గాల ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ ఆలీ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన బీఆర్ఎస్ సభ ఏర్పాట్లు పరిశీలించేందుకు వరంగల్ వెళ్తూ జనగామ ఆర్టీసీ చౌరస్తా వద్ద కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహమూద్‌అలీ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా నిర్వహించే రజతోత్సవ సభ దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే అతి పెద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన గొప్ప సెక్యూలర్ నాయకుడు కేసీఆర్ అన్నారు. తక్కువ కాలంలో దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దింది కేసీఆర్ మాత్రమే అన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు సలీం, నాయకులు సాజిద్, సయ్యద్ జహంగీర్, యాకుబ్ పాషా, గులాం, జానీ, అన్వర్ పాషా, అక్తర్ పాషా, అమీర్, రిజ్వాన్, ఆమెర్, సయ్యద్ ఫజల్, రాజకుమార్ ఆర్, పానుగంటి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

**బచ్చన్నపేటలో..**

బచ్చన్నపేట : ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజితోత్సవ సభకు ఉప్పెనలా కదలి రావాలని బీఆర్ఎస్ నేతలు పిలుపునిచ్చారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఎద్దుగూడెంలో వాల్‌పోస్టర్లు అంటించారు. ప్రమోద్ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే పల్లెలు అభివృద్ధి చెందాయన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్నీ కష్టాలేనన్నారు.

**లింగాలఘనపురంలో..**

లింగాలఘనపురం : తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో క్లస్టర్ ఇన్‌చార్జిల నేతృత్వంలో వాల్‌పోస్టర్లు అంటించి రజతోత్సవ సభపై ప్రచారం నిర్వహించారు. నెల్లుట్లలో జయశ్రీ మాట్లాడుతూ ఎల్కతుర్తిలో జరిగే సభకు వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల కన్వీనర్ బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షులు ఏదునూరి వీరన్న, దుంబాల భాస్కర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బాల్నె సిద్ధిలింగం, మాజీ వైస్‌ఎంపీపీ చౌదరపెల్లి శేఖర్, గండి యాదగిరి, డాక్టర్ సుధీర్, ఎడ్ల రాజు, కేమిడి యాదగిరి, బెజ్జం చంద్రయ్య పాల్గొన్నారు.

**దేవరుప్పులలో..**

దేవరుప్పుల : బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మండలంలోని ఆయా గ్రామాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ ప్రచారం చేస్తున్నారు. మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, తీగల దయాకర్, బస్వ మల్లేశ్, చింత రవి, ధరావత్ రాంసింగ్, గండిపల్లి యాకయ్య నేతృత్వంలో సభ పోస్టర్లను ఆవిష్కరించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి నేతృత్వంలో మండలంలోని 32 గ్రామపంచాయతీల నుంచి ఐదు వేల మంది ఎల్కతుర్తిలో జరిగే సభకు హాజరౌతున్నట్లు వారు తెలిపారు. ఇదిలా ఉండగా కడవెండిలో గ్రామశాఖ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్ నేతృత్వంలో పార్టీ జెండా గద్దెను ముస్తాబు చేశారు. గ్రామం నుంచి 200 మంది సభకు వెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్క రమేశ్, దుబ్బాక రత్నాకర్ రెడ్డి,సులుగురు మహేశ్, జిట్టె సంపత్, బూడిది ప్రశాంత్, నల్ల నందకిషోర్, వినయ్‌రెడ్డి పాల్గొన్నారు.

**జనగామ రూరల్‌లో..**

జనగామ రూరల్ : ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరి గౌడ్ కోరారు. మంగళవారం జనగామలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాలు, వాల్ పోస్టర్లు, కండువాలతో పాటు సామాగ్రి అందజేశారు. ఆయన మాట్లాడుతూ రజతోత్సవ సభకు మండలం నుంచి వేలాదిగా ప్రజలను తరలించాలని కోరారు. ఇందుకు కార్యకర్తలంతా సన్నద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి యాకూబ్‌పాషా, గ్రామాల అధ్యక్షులు చినబోయిన నర్సయ్య, చాట్లా డానియల్, ఐలయ్య, మాజీ సర్పంచ్‌లు శానబోయిన శ్రీనివాస్, వినోద్, నాయకులు బొల్ల సంపత్ యాదవ్, సంతోష్, సిద్ధులు పాల్గొన్నారు.



జనగామలో మాట్లాడుతున్న మాజీ మంత్రి మహమూద్ ఆలీ



రఘునాథపల్లిలో బీఆర్ఎస్‌లో చేరుతున్న సంపత్



దుబ్బ తండాలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న యాకయ్య

### బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

రఘునాథపల్లి, ఏప్రిల్ 22: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించడంతో విసుగెత్తిన ఆ పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పార్టీ మండల ఇంచార్జిలు కుమార్‌గౌడ్, ముసిపట్ల విజయ్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రం సంపత్ మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. నాయకులు మాట్లాడుతూ పార్టీలోకి వచ్చిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయకపోవడంతో ప్రజలంతా తిరుగు బాటు చేస్తున్నారని తెలిపారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ మాజీ చైర్‌పర్సన్ ప్రేమలతారెడ్డి, నాయకులు ఆకుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎద్దుగూడెంలో వాల్‌పోస్టర్లు అంటిస్తున్న ప్రమోద్



నెల్లుట్లలో వాల్‌పోస్టర్లను అంటిస్తున్న జయశ్రీ



జనగామలో పార్టీ సామగ్రి పంపిణీ చేస్తున్న యాదగిరిగౌడ్



కడవెండిలో పార్టీ జెండా గద్దెను సిద్ధం చేసిన నాయకులు

## వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పాలకుర్తి, ఏప్రిల్ 22: వేసవిలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తాగు నీటి సమస్య తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నీటి పారుదల, మిషన్ భగీరథ, మున్సిపల్ శాఖల అధికారులతో నియోజక వర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. యశస్వినీరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో తాగు నీటి సమస్య ఉన్నప్పుడు అధికారులు తన దృష్టికి తీసుకురావాలన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ల పనుల్లో వేగం పెంచాలన్నారు. తొర్రూరు పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం పాలకుర్తి మండలం తొర్రూరు(జే)లో రూ.19 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆమె భూమి పూజ చేశారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ సీఈ అశోక్, ఎస్ఈ సుధీర్, ఈఈలు సీతారాంనాయక్, రమేశ్‌బాబు, ప్రవీణ్, డీఈ శ్రీకాంత్ శర్మ, మిషన్ భగీరథ డీఈ కూనమల్ల సంధ్య, ఏఈ ప్రశాంతి, కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, గుగ్గిళ్ల ఆదినారాయణ, చిలువేరు కృష్ణమూర్తి, కాంట్రాక్టర్ వర్రె వెంకన్న పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

రఘునాథఫల్లి, ఏప్రిల్ 22: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని ప్రధానోధ్యాయులు జాన్ సందర్‌రావు అన్నారు. మండలంలోని కోమల్ల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ప్రపంచ ధరిత్రీ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు మొక్కలు నాటడం వల్ల ప్రయోజనాలు, ప్లాస్టిక్‌తో ఏర్పడే అనర్థాలను వివరించారు. హెచ్‌ఎం మాట్లా డుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుష్ప, మాధవి, సంతోష్‌రెడ్డి, అన్నపూర్ణ, సురేశ్ పాల్గొన్నారు.

## మత్స్యకార్మిక సంఘం మండల కార్యవర్గం ఎన్నిక

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 22 : మత్స్య కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా గోనెల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా లింగనబోయిన రాజును ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేశ్ తెలిపారు. మంగళవారం జరిగిన మండల సదస్సులో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోనెల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా లింగనబోయిన రాజు, ఉపాధ్యక్షులుగా చెన్నూరి వెంకటేశ్వరు, కోల పెద్ద సోమయ్య , పర్శ బాలకృష్ణ , భాషబోయిన సంపత్ , సహాయ కార్యదర్శులుగా ఎలబోయిన ఉప్పలయ్య, మల్లెబోయిన వెంకటయ్య, కట్ట శ్రీకాంత్ , కోశాధికారిగా మారబోయిన రమేశ్, మహిళా కన్వీనర్‌గా పిట్టల స్వరూపను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మత్స్యకార్మికుల హక్కుల సాధనకు పోరాడుతామని తెలిపారు.



ఎం వెంకన్న, రాజు

## ఇంటర్ ఫలితాల్లో ఏబీవీ, శ్రీ గాయత్రి విద్యార్థుల ప్రతిభ

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 22 : ఇంటర్ ఫస్టియర్, సెకండ్ ఇయర్ ఫలితాల్లో జనగామ జిల్లా కేంద్రానికి చెందిన ఏబీవీ, శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభకనబర్చినట్లు ఆ కళాశాల డైరెక్టర్ సంజీవరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ విభాగంలో మినుముల సంజీవరెడ్డి 466 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. 464 మార్కులతో రాధిక, కీర్తిక, పావని, సాయి నికిల్, భాను ప్రసాద్ రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రతిభకనబర్చినట్లు పేర్కొన్నారు. బైపీసీ విభాగంలో భాను 432, సీఈసీలో టీ చరణ్ 478, ఒకేషనల్ విభాగంలో చంటి, శ్రీకాంత్ 492 మార్కులు సాధించినట్లు తెలిపారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో జోమా అంజుమ్ 991 మార్కులు, భవాని 987, వైష్ణవి, అనుషా 985 మార్కులు పొందినట్లు పేర్కొన్నారు. బైపీసీ విభాగంలో సంజనా 989, అర్చన 985, రేవతి 982 మార్కులు సాధించినట్లు తెలిపారు. హ్యూమానిటీస్ విభాగంలో మహేందర్ 977, లేఖన 901 మార్కులతో ప్రతిభకనబర్చినట్లు డైరెక్టర్ సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఈ ఫలితాలకు కారకులైన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

### స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎడ్ల సందీప్



జఫర్‌గఢ్, ఏప్రిల్ 22 : స్వేరోస్ ఇంటర్నేషనల్ సంస్థ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎడ్ల సందీప్‌ను నియమించినట్లు రాష్ట్ర కన్వీనర్ చాతల్ల సదానందం తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మండలంలోని రఘునాథపల్లికి చెందిన సందీప్ స్వేరోస్ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించాడని తెలిపారు. సందీప్ మాట్లాడుతూ స్వేరోస్ కార్యకలాపాలను జిల్లా స్థాయిలో విస్తరింపచేసేందుకు కృషి చేస్తానన్నారు. ఇందుకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల హవా..

**జిల్లాలో సెకండియర్‌లో 64.67 శాతం, ఫస్టియర్‌లో 55.27 శాతం ఉత్తీర్ణత**



జనగామ చౌరస్తా, ఏప్రిల్ 22 : ఇంటర్మీడియట్ విద్యార్థుల వార్షిక పరీక్షల ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. జిల్లాలో సెకండ్ ఇయర్ విద్యార్థులు జనరల్ విభాగంలో 3046 మంది పరీక్ష రాయగా 1970 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు డీఐఈవో జితేందర్ తెలిపారు. 64.67 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు పేర్కొన్నారు. ఒకేషనల్ విభాగంలో 1031 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 664 మంది ఉత్తీర్ణులయ్యారు. 64.40 ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఫస్టియర్ జనరల్ విభాగంలో 3143 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 1737 మంది ఉత్తీర్ణత సాధించారు. 55.27 ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఒకేషనల్ విభాగంలో 1108 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 549 మంది ఉత్తీర్ణత సాధించారు. 49.55 ఉత్తీర్ణత శాతం నమోదైనట్లు డీఐఈవో జితేందర్ తెలిపారు. ఫలితాల్లో బాలికలదే పై చేయి అన్నారు.

**ప్రభుత్వ విద్యాసంస్థల విజయకేతనం**

ఇంటర్ ఫలితాల్లో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థులు ప్రతిభకనబర్చారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సెకండ్ ఇయర్ విద్యార్థులు బైపీసీ విభాగంలో పీ కృష్ణవేణి 940 మార్కులు, ఎంపీసీలో బీ అంజలి 878, సీఈసీ అఫీరా బేగం 792, హెచ్ఈసీ స్రవంతి 758, ఒకేషనల్ ఎంపీహెచ్‌డబ్ల్యులో జీ అక్షయ 954 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సునంద తెలిపారు. జిల్లాలోని కేజీబీవీ కళాశాలల్లో ఎంపీసీ సెకండ్ విద్యార్థిని ఆర్ అంజలి 967 (పాలకుర్తి), బైపీసీలో ఈ నవ్య 954 (పాలకుర్తి), సీఈసీలో జే శాలిని 951 (స్టేషన్ ఘన్‌పూర్), ఎంపీహెచ్‌డబ్ల్యులో కే పావని 962 మార్కులు (బచ్చన్నపేట) సాధించారని స్పెషల్ ఆఫీసర్ గౌసియా బేగం పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ బైపీసీలో జీ అక్షయ్ 939 మార్కులు, జే సిద్దార్థ 933, ఎంపీసీలో జే అనివాస్ 927, ఎం సుజిత్ 841 మార్కులతో ఉత్తమ ప్రతిభకనబర్చినట్లు ప్రిన్సిపాల్ అనిల్‌బాబు తెలిపారు. ఫస్టియల్ బైపీసీలో ఎం విష్ణువర్ధన్ 430 మార్కులు, సీహెచ్ కార్తీక్ 412 మార్కులు, ఎంసీసీలో కుద్దూస్ 433 మార్కులు, ఆనంద్ 432 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. పెంబర్తి మహాత్మా జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ విద్యార్థులు జే కరుణాశ్రీ 982, ఎంపీసీలో బీ గీతాంజలి 957, సీఈసీలో ఎస్ కల్యాణి 965 మార్కులతో ఉత్తమ ప్రతిభకనబర్చినట్లు ప్రిన్సిపాల్ అనిత, డీసీవో శ్రీనివాస్ తెలిపారు. ఫస్టియర్ ఎంపీసీలో పీ కీర్తన 462, జీ రవళి 462, బైపీసీలో టీ గౌరి 432 మార్కులు, సీఈసీలో ఎం శివ చైతన్య 442 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఐదు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో 293 మంది సెకండ్ ఇయర్ విద్యార్థులు పరీక్షలు రాయగా 202 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 68.94 ఉత్తీర్ణత శాతం నమోదు అయింది. ఫస్టియర్‌లో 298 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 148 మంది 49.66 శాతంతో ఉత్తీర్ణత సాధించారు.

**స్టేషన్‌ఘన్‌పూర్‌లో ..**

స్టేషన్ ఘన్‌పూర్ : ఇంటర్ ఫలితాల్లో మండలంలోని మైనార్టీ, మోడల్ స్కూల్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రథమ సంవత్సరంలో 76 శాతం, ద్వితీయలో 98 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ప్రథమలో 29.03 శాతం, ద్వితీయలో 54.16 శాతం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ 24 శాతం, ద్వితీయ సంవత్సరంలో 39 శాతం, కేజీబీవీలో ప్రథమలో 73.9 శాతం, ద్వితీయ సంవత్సరంలో 90 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ తెలిపారు. ఎంపీసీ ప్రథమలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన శ్వేత 451 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో మైనార్టీ గురుకుల కళాశాలకు చెందిన శ్రావణి 981 మార్కులు సాదించారు. ప్రథమ సంవత్సరం బీపీసీలో మైనార్టీ గురుకులంలో నవ్య 431, ద్వితీయ సంవత్సరంలో అఖిల 965 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం సీఈసీలో కేజీబీవీకి చెందిన చందన 417, ద్వితీయ సంవత్సరం సీఈసీలో జే శాలిని 951 మార్కులు సాధించారు. వొకేషనల్ ఎంపీహెచ్‌బ్ల్యూ ప్రథమలో శ్రావణి 461, ద్వితీయ సంవత్సరంలో అక్షయ 956 మార్కులు సాధించారు.

**జఫర్‌గఢ్‌లో..**

జఫర్‌గఢ్ : మండలంలోని మోడల్ కాలేజీలో ఇంటర్ సెకండియర్ ఎంపీసీలో కోల మానస 923/1000 మార్కులు, బైపీసీలో శవనబోయిన శైలజ 829, సీఈసీలో నంచర్ల సాత్విక 859 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలిపారు. ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో ఎంపీసీలో దేశిని షణ్ముఖ ప్రియ 456/470, బైపీసీ లో కుంటా లిఖిత 379/430 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారన్నారు. కేజీబీవీ కళాశాలలో సెకండియర్ ఫలితాల్లో ఎంపీసీలో అనూరాధ 889, బైపీసీలో వై సంధ్యారాణి 939 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ స్వప్న తెలిపారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో కళ్యాణి 448/470, బైపీసీ లో స్రవంతి 420/440 మార్కులు సాధించారని తెలిపారు. సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల కళాశాలలో ఎంపీసీ సెకండియర్‌లో ఆర్ ఐశ్వర్య 866, బైపీసీ లో 820 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ వరలక్ష్మీ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ సెకండియర్ లో షేక్ సమీరా 824, శవనబోయిన అశ్విని బైపీసీ 819 మార్కులు సాదించినట్లు ప్రిన్సిపాల్ ప్రమోద్ తెలిపారు.

**కొడకండ్లలో..**

కొడకండ్ల : మండల కేంద్రంలోని గురుకుల కళాశాలలో ఎంపీసీ రెండో సంవత్సరం విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థుల్లో జే పల్లవి 993/1000 మార్కులు సాధించింది. సీహెచ్ స్పందన 992, బైపీసీ రెండో సంవత్సరం రుచిత 990, ఎన్ అశ్విత 989, ఎస్ మహలక్ష్మి 989, ఎంపీసీ మొదటి సంవత్సరం స్వాతి 468/470, అక్షయ 467, యామిని 467, అక్షర 467, అన్నవి 467, చాతుర్య 467, ఎస్ సోనాలిక 467, సీహెచ్ కావ్య 467, బైపీసీ మొదటి సంవత్సరం 98 శాతం ఉత్తీర్ణత సాధించారు. బీ పావని 438/440, ఎన్ అలేఖ్య 437, ఎమ్ సింధు 437, శివాని 437, లిఖిత 437 మార్కులు సాధించారు. విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

**నర్మెటలో..**

నర్మెట : నర్మెటలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 80 శాతం ఉత్తీర్ణత, ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరంలో 86 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయా కళాశాల ప్రిన్సిపాల్స్ పుష్పకుమారి, మల్లేశం తెలిపారు. మోడల్ స్కూల్‌లో ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో అస్మిత 936 మార్కులు, బైపీసీలో శ్రీరేఖ 936, సీఈసీలో కే నిఖిత 786 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో 74.15 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వారు పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 79 మందికిగాను 68 మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో 61 మందికిగాను 47 మంది ఉత్తీర్ణులయ్యారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో ఎల్ హారిక 942 మార్కులతో మొదటి ర్యాంకు, ఎంపీసీ ద్వితీయ సంవత్సరలో జె.శ్రీజ 927 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ మల్లేశం తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారు సన్మానించారు.

**బచ్చన్నపేటలో..**

బచ్చన్నపేట : ఇంటర్ సెకండ్ ఇయర్‌లో బచ్చన్నపేటకు చెందిన లిఖిత 981 మార్కులు సాధించి మండల టాపర్‌టా నిలించింది. సీఈసీలో పసుల పావని 913, బైపీసీలో బీ రమ్య 951 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ భారతీదేవి వెల్లడించారు. సెకండ్ ఇయర్‌లో 62 మందికి గాను 32 మంది, మొదటి సంవత్సరంలో 64 మందికిగాను 30 మంది ఉత్తీర్ణులయ్యారు. కేజీబీవీలో ఇంటర్ సెకండ్ ఇయర్‌లో సీఈసీలో కే సరిత 918 మార్కులు, ఎంపీహెచ్‌డబ్ల్యూలో పావని 962 మార్కులు సాధించినట్లు ప్రత్యేకాధికారి గీత తెలిపారు. మొదటి సంవత్సరంలో కవిత 433, ఉమ 487 మార్కులు తెచ్చుకున్నట్లు వివరించారు.

**లింగాలఘనపురంలో..**

లింగాలఘనపురం : స్థానిక మోడల్ స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ ఫలితాల్లో ఎస్ సాత్విక 979, వై మధులిక 958 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవళిక 456 మార్కులు, సీహెచ్ స్పందన 446 మార్కులు సాధించారు. సృజన 948, ప్రణీత 917, మధుప్రియ 953, రక్ష 911 మార్కులు సాధించగా, హర్షిని 442, స్ఫూర్తి 440, హేమ 436, అరవింద్ 455,రాఘవి 434,మానస 417, మౌనిక 405, మహేశ్ 383, సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 67 మంది పరీక్షలు రాయగా 36 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరంలో 45 మంది పరీక్షల్లో పాల్గొనగా 23 మంది ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థులను మోడల్‌స్కూల్ స్పెషలాఫీసర్ సునీత అభినందించారు.

**దేవరుప్పలలో..**

దేవరుప్పుల : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 37 శాతం, రెండో సంవత్సరంలో 58 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. జనరల్ సీఈసీ రెండో సంవత్సర ఫలితాల్లో సాహూమహరాజ్ 860 మార్కులు సాధించి కళాశాల టాప్‌గా నిలిచారు. ఒకేషనల్ విభాగంలో ఎంపీహెచ్‌డబ్ల్యూ(మహిళ) ఎస్ స్వప్న 926 మార్కులు సాధించింది. ఎంఎల్‌టీలో జానకిరాం 963, ఏ అండ్ టీ లో దుర్గాప్రసాద్ 803,ఎంపీసీ జనరల్‌లో గాయత్రి 739 మార్కులు సాధించారు..